

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

ఆదిలాబాద్

8 పేజీలు | శనివారం | అక్టోబర్ 28, 2023 | www.navatelangana.com



ఆదివాసుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం

- జల్, జంగల్, జమీన్‌కు ఆరాటం
- నిజాం నవాబును ఎదురించిన వీరుడు
- నేడు కుమురం భీం వర్ధంతి

8లో...



పోలీసులు ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయొద్దు

- ఎస్పీ డి.ఉదయ్‌కుమార్‌రెడ్డి
- యశోద ఆస్పత్రి ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందికి ఉచిత వైద్య శిబిరం

2లో...

నలుగురు కొత్త..ఇద్దరు పాత..!

- కాంగ్రెస్ రెండో జాబితాలో ఆరుగురికి టికెట్లు
- ఆదిలాబాద్‌లో కంది..బోథ్‌లో వన్నెల అశోక్, ఆసిఫాబాద్‌లో శ్యాంనాయక్
- ఖానాపూర్ నుంచి వెడ్మ బొజ్జు బరిలోకి
- సిర్పూర్ నుంచి రావి శ్రీనివాస్, ముధోల్‌లో నారాయణరావుపటేల్‌కు దక్కిన చోటు
- చెన్నూర్‌పై వీడని పీఠముడి..

తీవ్ర ఉత్కంఠ నడుమ ఎట్టకేలకు కాంగ్రెస్ రెండో జాబితాను ఆ పార్టీ అధిష్టానం అధికారికంగా విడుదల చేసింది. శుక్రవారం సాయంత్రం ఆరు నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించింది. చెన్నూర్ మాత్రం సీపీఐకి కేటాయిస్తారని ప్రచారం జరుగుతుండటంతో ఆ స్థానంలో ఖరారు చేయలేదు. తాజాగా ప్రకటించిన జాబితాలో నలుగురు అభ్యర్థులు తొలిసారి అసెంబ్లీకి పోటీ చేస్తున్న వారు కాగా.. ఇద్దరు మాత్రం ఇది వరకు పోటీ చేసిన వారే కావడం గమనార్హం. మరోపక్క ఇది వరకే తొలి జాబితాలో మంచిర్యాల, బెల్లంపల్లి, నిర్మల్ నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించిన హస్తం పార్టీ..తాజాగా మిగిలిన ఆదిలాబాద్, బోథ్, ముధోల్, ఖానాపూర్, ఆసిఫాబాద్, సిర్పూర్ నియోజకవర్గాలకు అభ్యర్థులను వెల్లడించింది. ఇక మిగిలిన చెన్నూర్ సీటును సీపీఐకి కేటాయిస్తారా..లేదంటే కాంగ్రెస్ అభ్యర్థులే పోటీ చేస్తారా అనేది స్పష్టత రావాల్సి ఉంది.

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి





వివరాలు 2లో...









నేడు బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభ

- హాజరుకానున్న మంత్రి హరీశ్‌రావు



ఆదిలాబాద్‌అర్బన్ : అధికార బీఆర్ఎస్ ఎన్నికల సమరాన్ని ఇప్పటికే ప్రారంభించింది. ఇందులో భాగంగా శనివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని డైట్ మైదానంలో ప్రజా ఆశీర్వాద సభను నిర్వహిస్తోంది. రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. సభ నిర్వహణకు సంబంధించి ఏర్పాట్లను శుక్రవారం ఎమ్మెల్యే జోగు రామన్న, బీఆర్ఎస్ బోథ్ నియోజకవర్గ అభ్యర్థి అనిల్‌జాదవ్ పరిశీలించారు. తొలుత ఉదయం 10.30గంటలకు మావల జాతీయ రహదారి దగ్గరి నుంచి పట్టణం వరకు బైక్ ర్యాలీ నిర్వహించనున్నారు. పట్టణంలోని ప్రధాన కూడళ్ల గుండా పెద్ద ఎత్తున ఈ ర్యాలీ నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. అనంతరం స్థానిక డైట్ మైదానంలో వేలాది మందితో సభను నిర్వహించనున్నారు. ఈ సభకు మంత్రి హరీశ్‌రావు హాజరుకానున్నారు. అంతకుముందు ఉట్నూర్‌లో నిర్వహించే సభలోనూ ఆయన ముఖ్య అతిథిగ పాల్గొనున్నట్లు ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

బీఆర్ఎస్‌కు రాథోడ్ బాపురావు రాజీనామా

నవతెలంగాణ- ఆదిలాబాద్‌టౌన్



అధికార బీఆర్ఎస్ పార్టీకి బోథ్ సిట్టింగ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు రాజీనామా చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల త ా ం ˇ డ ˇ రామారావు(కేటీఆర్)కు రాజీనామా లేఖను పంపించారు. తనకు టికెట్ ఇవ్వకపోవడంతో నిరాశ చెందినట్లు ఆయన లేఖలో పేర్కొన్నారు. బీఆర్ఎస్(అప్పటి టీఆర్ఎస్) నుంచి బోథ్‌లో రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఆయనకు రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ టికెట్ కేటాయించలేదు. దీంతో అసంతృప్తికి గురైన బాపురావు ఇటీవల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని కలిసి బోథ్ టికెట్ ఇవ్వాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం బోథ్ నుంచి పోటీకి అవకాశం కల్పిస్తుందేమోనని భావించారు. కాని అధిష్టానం వన్నెల అశోక్ వైపే మొగ్గు చూపింది. దీంతో బాపురావుకు నిరాశ తప్పలేదు.

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రూ.6లక్షలు పట్టివేత

- బోథ్, రామకృష్ణాపూర్‌లో రూ.3లక్షల చొప్పన, బెల్లంపల్లిలో రూ.2లక్షలు స్వాధీనం

నవతెలంగాణ-బోథ్

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా శుక్రవారం పోలీసుల తనిఖీల్లో రూ.6లక్షలు పట్టుబడ్డాయి. బోథ్, రామకృష్ణాపూర్‌లో రూ.3లక్షల చొప్పున స్వాధీనం చేసుకున్నారు. బోథ్ మండలం ఘన్‌పూర్ అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద నిబంధనలకు విరుద్ధంగా ఇన్నోవా(ఎంహెచ్26బిహెచ్ 6000)లో తీసుకెళ్తున్న నగదు రూ.3లక్షలు పట్టుకున్నామని హెడ్ కానిస్టేబుల్ నాందేవ్ తెలిపారు. ఎన్నికల నిబంధనల ప్రకారం అంతర్రాష్ట్ర సరిహద్దుల్లో ఎస్ఎస్ పోలీస్ టీం తనిఖీల్లో భాగంగా డబ్బులు స్వాధీనం చేసుకున్నామన్నారు. స్వాధీనం చేసుకున్న డబ్బులను స్థానిక బ్యాంకులో డిపాజిట్ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మోహన్, పోలీస్ సిబ్బంది రమేష్ నాయక్, బీఎస్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

రామకృష్ణాపూర్ : ఎన్నికల నేపథ్యంలో పోలీసులు ముమ్మరంగా తనిఖీలు చేపడుతున్నారు. వాహనాలను తనిఖీలు నిర్వహించి ఎలాంటి ఆధారాలు లేని నగదును సీజ్ చేస్తున్నారు. శుక్రవారం పట్టణంలోని భగత్‌సింగ్‌నగర్ ప్రాంతంలో సరైన ఆధారాలు లేకుండా తీసుకెళ్తున్న రూ.3లక్షల నగదును పట్టుకున్నామని ఎస్సై రాజశేఖర్ తెలిపారు. జవహర్‌నగర్ చెందిన కె.రశీద్ ఎలాంటి ఆధారాలు లేకుండా నగదును తీసుకెళ్తున్నాడని, అతని వద్ద నగదును సీజ్ చేశామని తెలిపారు. ఆధారాలు లేకుండా పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకెళ్తే సీజ్ చేస్తామని పేర్కొన్నారు.



బోథ్ : ఘన్‌పూర్ చెక్‌పోస్టు వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు

తాండూర్ : బెల్లంపల్లి వన్‌టౌన్ పరిధిలోని కాంటా ఏరియా సమీపంలో వాహనాల తనిఖీలో భాగంగా పోలీసులు రూ.2లక్షల నదుగు స్వాధీనం చేసుకున్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా ఎక్కువ మొత్తంలో నగదు కలిగి ఉన్న స్టేషన్ రోడ్డుకు చెందిన ఎండి రాజ్‌మొహమ్మద్ వద్ద రూ.2లక్షలు సీజ్ చేశామని ఎస్సై బన్సీలాల్ తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
శనివారం అక్టోబర్ 28, 2023

రణదివెనగర్‌లో మున్సిపల్ చైర్మన్ ప్రచారం



నవతెలంగాణ -ఆదిలాబాద్‌అర్బన్

పట్టణంలోని రణదివెనగర్‌లో శుక్రవారం మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ ఎన్నికల ప్రచారం చేశారు. గడపగడపకు తిరుగుతూ బీఆర్ఎస్ మేనిఫెస్టో గురించి వివరించారు. అభివృద్ధి చేస్తున్న పార్టీ అభ్యర్థి రామన్నను గెలిపించాలని కోరారు. ఆయన వెంట కౌన్సిలర్ కోవ రవి, నాయకులు ఫర్వీన్ ఫెరోజ్, నంద, గాజు రాథోడ్, ఇబ్బు, నవీన్, జబ్బర్, సంజయ్, సునీల్, శ్రీధర్ పాల్గొన్నారు.

నలుగురు కొత్త..ఇద్దరు పాత..!

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ నుంచి పోటీ చేయాల్సిన అభ్యర్థుల జాబితా వెల్లడైంది. తొలి విడతలో మూడు స్థానాలకు ప్రకటించిన ఆ పార్టీ అధిష్టానం..తాజాగా రెండో జాబితాలో మరో ఆరు నియోజకవర్గాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. ఇక ఇప్పటికే అధికార బీఆర్ఎస్ ఉమ్మడి జిల్లాలో పది స్థానాలకు అభ్యర్థులను ప్రకటించగా.. బీజేపీ మంచిర్యాల, చెన్నూర్, ఆసిఫాబాద్ స్థానాలకు మినహాయించి మిగితా ఏడు నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించింది. ఇక కాంగ్రెస్ తొలి విడతలో మూడు నియోజకవర్గాలకు అభ్యర్థులను వెల్లడించింది. ఇందులో మంచిర్యాల నుంచి మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్‌సాగర్‌రావు, బెల్లంపల్లి నుంచి మాజీ మంత్రి గడ్డం వినోద్, నిర్మల్ నుంచి సీనియర్ నాయకుడు కూచాడి శ్రీహరిరావుకు టికెట్లు కేటాయించింది. తాజాగా మిగిలిన ఆరు నియోజకవర్గాలకు కూడా అభ్యర్థులను ఖరారు చేయడంతో ఎన్నికల్లో పోటీ చేసే ప్రధాన పార్టీల అభ్యర్థులెవరో తేలిపోయింది. చెన్నూర్ స్థానం మినహా..తొమ్మిది స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ప్రకటించింది. బీజేపీ మరో మూడు స్థానాల్లో ప్రకటిస్తే.. సార్వత్రిక ఎన్నికల బరిలో ఉండే అభ్యర్థులెవరో తెలిసిపోనుంది.

ఆరు స్థానాలకు ఖరారు..!

కాంగ్రెస్ పార్టీ తాజాగా నాలుగు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. ఆదిలాబాద్ నియోజకవర్గంలో ఇటీవల బీజేపీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎస్ఆర్ఐ కంది శ్రీనివాస్‌రెడ్డికి టికెట్ దక్కింది. ఇక్కడ తొలి నుంచి టికెట్ ఆశించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత, పార్టీ జిల్లా అధ్యక్షుడు సాజిద్‌ఖాన్, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ సంజీవరెడ్డిలకు చివరికి నిరాశే ఎదురైంది. టికెట్ కోసం చివరి వరకు ప్రయత్నం చేసినా పార్టీ అధిష్టానం మాత్రం శ్రీనివాస్‌రెడ్డి వైపే మొగ్గుచూపింది. ఇక ఆసిఫాబాద్ నుంచి మాజీ రవాణా అధికారి శ్యామ్‌నాయక్ పేరును ఖరారు చేసింది. ఇటీవలే ఉద్యోగానికి స్వచ్ఛంద పదవీ విరమణ పొందిన ఈయన కాంగ్రెస్‌లో చేరి టికెట్ ఆశించారు. ఇక్కడ మాజీ సర్పంచ్ మర్సుకోల సరస్వతి, డా.రాథోడ్ గణేష్‌లు తొలి నుంచి టికెట్ ఆశించారు. టికెట్ కోసం చివరి వరకు తీవ్రంగా ప్రయత్నం చేశారు. కానీ కొత్తగా కాంగ్రెస్‌లో చేరిన శ్యామ్‌నాయక్ వైపే పార్టీ అధిష్టానం మొగ్గుచూపింది. ఖానాపూర్‌లో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెడ్మ బొజ్జుకు ఆ పార్టీ అధిష్టానం టికెట్ ఖరారు చేసింది. ఇక్కడ ఇటీవలే బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన సిట్టింగ్ ఎమ్మెల్యే రేఖానాయక్‌తో పాటు పలువురు టికెట్ ఆశించారు. కానీ సామాజిక సమీకరణాల దృష్ట్యా ఆ పార్టీ అధిష్టానం మాత్రం వెడ్మ బొజ్జు వైపే మొగ్గుచూపింది. ఇక బోథ్ నియోజకవర్గంలో డా.వన్నెల అశోక్‌కు టికెట్ ఖరారు చేసింది. ఇక్కడ తాజాగా బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన సిట్టింగ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు టికెట్ ఆశించారు. ఈయనకు టికెట్ వస్తుందని ప్రచారం జరిగినా అధికారిక జాబితాలో మాత్రం ప్రకటించలేదు. ఈయనతో పాటు ఆడె గజేందర్, డా.నరేష్‌జాదవ్‌లు సైతం టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నం చేశారు. కానీ వన్నెల అశోక్‌కు కేటాయిస్తూ అధిష్టానం నిర్ణయం తీసుకోవడంతో వీరికి నిరాశ తప్పలేదు. సిర్పూర్ నియోజకవర్గంలో గత ఎన్నికల్లో బీఎస్పీ నుంచి పోటీ చేసిన రావి శ్రీనివాస్ గత కొన్నేండ్ల క్రితం కాంగ్రెస్‌లో చేరారు. తాజాగా ఈయనకు కాంగ్రెస్ టికెట్ ఖరారు చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఇక్కడి నుంచి టికెట్ ఆశించిన కృష్ణారెడ్డికి నిరాశ తప్పలేదు. ఇక ముథోల్ నియోజకవర్గంలో ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎమ్మెల్యే నారాయణరావుపటేల్‌కు ఆ పార్టీ అధిష్టానం టికెట్ కేటాయించింది. దీంతో ఇక్కడ టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నం చేసిన కొమైవార్ కిరణ్‌కుమార్‌కు చివరకు నిరాశే ఎదురైంది.

ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

అసెంబ్లీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శుక్రవారం మంచిర్యాల జిల్లా నస్పూర్ సింగరేణి అతిథి గృహంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, ఎన్నికల అధికారులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారిని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికలను అధికారులు సమన్వయంతో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఆదిలాబాద్ జిల్లాలో ఎన్నికల నిర్వహణకు తీసుకుంటున్న చర్యలను కలెక్టర్ సీఈవోకు వివరించారు.

పోలీసులు ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయొద్దు : ఎస్పీ

- యశోద ఆస్పత్రి ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందికి ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పోలీసు సిబ్బంది 24 గంటలు విధులను నిర్వర్తిస్తూ ఆరోగ్యంపై నిర్లక్ష్యం వహిస్తారని, ఎటువంటి అశ్రద్ధ వహించకుండా ఉండాలని ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి సూచించారు. పోలీసు సిబ్బంది ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకుంటూ యశోద హాస్పిటల్ సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కార్డియాలజీ, గైనకాలజీ, పల్మనాలజీ, జనరల్ ఫిజీషియన్, ఆర్థోపెడిక్ స్పెషలిస్ట్‌ల ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులకు శుక్రవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో వైద్య పరీక్షలు నిర్వహించారు. అదేవిధంగా శరత్ మాక్స్ హాస్పిటల్ సహకారంతో సిబ్బందికి కంటి పరీక్షలు కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అడిషనల్ ఎస్పీ సి సమైజన్‌రావు మెడికల్ క్యాంపును ప్రారంభించారు. మెడికల్ క్యాంపులో దాదాపు 300 మంది పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు వైద్య పరీక్షలను చేయించుకున్నారు. కార్యక్రమంలో డీఎస్పీ వర్టికల్ పోతారం శ్రీనివాస్, అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ మురళి, నవీన్ కుమార్, కార్తీక్ పాల్గొన్నారు.



కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దు



నవతెలంగాణ-తలమడుగు

ఆరు పథకాలు అమలు చేస్తామంటూ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలను మోసం చేసేందుకు వస్తున్నారని, వారి మాటలు నమ్మి మోసపోవద్దని బీఆర్ఎస్ కన్వీనర్ తోట వెంకటేష్ తెలిపారు. శుక్రవారం సుంకిడి గ్రామంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు సంక్షేమ పథకాలు అమలు చేస్తామంటూ మోసం చేసేందుకు వస్తున్నందున ఓటర్లు జాగ్రత్తగా ఉండాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు రైతులకు 24గంటలు ఉచిత విద్యుత్తు అందిస్తే అన్ని గంటలు అవసరం లేదంటూ మాట్లాడడం సిగ్గుచేటని తెలిపారు. కర్ణాటక ఎన్నికల్లో ఆ రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు అంటూ మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు, రైతులు విద్యుత్ కోసం రోడ్డు ఎక్కి ఆందోళన చేయాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. 50సంవత్సరాలు పరిపాలించిన కాంగ్రెస్ నాయకులు ఏం అభివృద్ధి చేశారో ప్రజలకు తెలపాలన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి అనిల్ జాదవ్‌ను అత్యధిక మెజారిటీతో గెలుస్తున్నారని తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని డైట్ మైదానంలో మంత్రి హరీష్‌రావు బహిరంగ సభకు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. విలేకరుల సమావేశంలో ఆ పార్టీ నాయకులు కిరణ్ కుమార్, కేదారేశ్వర్‌రెడ్డి, మహేందర్ యాదవ్, జీవన్‌రెడ్డి, ఆశన్న యాదవ్, మల్లేష్, అభిరామ్‌రెడ్డి, అజయ్ కుమార్, వెంకన్న ఆసం రవి, గజానంద్ పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

రైతుబంధు పథకాన్ని నిలిపివేయాలంటూ కాంగ్రెస్ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసిందని పేర్కొంటూ శుక్రవారం మావల మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు రైతులతో కలిసి నిరసన తెలిపారు. టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను తగులబెట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు నల్ల రాజేశ్వర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ విధానాలను దుయ్యబట్టారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు పవన్, గోవర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, అజీమ్‌ఖాన్, సుధీర్, అభిమాన్, సంతోష్, మోసిన్, సునీల్, గంగన్న పాల్గొన్నారు.

పోలీసుల ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా ఈ నెల 18 నుండి 30 వరకు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం పట్టణంలో ప్రజలు, విద్యార్థులు, పోలీసుల ఆధ్వర్యంలో భారీ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో ప్రారంభమై పట్టణంలోని కలెక్టర్ చౌరస్తా, ఎన్టీఆర్ చౌక్, బస్టాండ్ మీదుగా కిసాన్ చౌక్, అంబేద్కర్ చౌక్, నేతాజీ చౌక్, వినాయక్ చౌక్ మీదుగా కొనసాగి ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్ వద్ద ముగిసింది. ఈ ర్యాలీలో దాదాపు 200 మంది పోలీసు సిబ్బంది, ప్రజలు, విద్యార్థులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రెండు దశాబ్దాల పాటు నిరంతరంగా సంఘవిద్రోహ శక్తులతో పోరాడి అసువులు బాసిన 57 మంది పోలీసు అమరవీరుల ప్రాణ త్యాగాల ఫలితమే ప్రస్తుతం ప్రశాంతమైన జిల్లాకు కారణమని తెలిపారు. ఆ పోలీస్ అమరవీరులను అనునిత్యం స్మరించుకుంటూ నిరంతరం ప్రజలలో చిరస్మరణీయంగా ఉండటానికి ప్రజాహిత కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేయడానికి సహకరిస్తున్న జిల్లా ప్రజలకు, పోలీసు సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు వి ఉమేందర్, పోతారం శ్రీనివాస్, సిఐలు కే సత్యనారాయణ, అశోక్, శ్రీనివాస్, బి సైదారావు, కె నరేష్, ప్రణయ్ కుమార్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు నవీన్, టి మురళి, కార్తీక్, రిజర్వేషన్ సిబ్బంది సబ్ డివిజనల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-తలమడుగు

బోథ్ మండల కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త కౌటిక పద్మ - శ్రీనివాస్ కుమారుడు కౌటిక శ్రీహాస్ మొదటి జన్మదిన వేడుకలు శుక్రవారం మండలంలోని లింగి వృద్ధాశ్రమంలో నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా ఎంపిడీవో రమాకాంత్ హాజరయ్యారు. జన్మదినాన్ని పురస్కరించుకుని ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదానం చేశారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ తమ కుమారుడి మొదటి జన్మదిన వేడుకలు ఆశ్రమంలో వృద్ధుల మధ్య జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఆశ్రమంలో జన్మదిన వేడుకలను జరపడం పట్ల శ్రీనివాస్ పద్మ దంపతులకు ఆశ్రమ నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు.

c m y k

3
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిర్మల్
శనివారం అక్టోబర్ 28, 2023

జిల్లా అధ్యక్షురాలు రమాదేవి రాజీనామా : బీజేపీకి షాక్



నవతెలంగాణ-భైంసా

నిర్మల్ జిల్లాలో బీజేపీకి గట్టి షాక్ తగిలింది. బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రమాదేవి ముధోల్ నియోజకవర్గం టికెట్ దక్కకపోవడంతో ఆమె జిల్లా అధ్యక్ష పదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. శుక్రవారం భైంసాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ పది సంవత్సరాలుగా బీజేపీకి ఎన్నో సేవలు అందించానని, తనకు పార్టీ అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నుంచి వచ్చిన వారికి బీజేపీ టికెట్ ఇవ్వడం ఏంటని ఆమె మండిపడ్డారు. భవిష్యత్తు కార్యాచరణను త్వరలో ప్రకటిస్తానని ఆమె చెప్పారు. సమావేశంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపు ఖాయం



నవతెలంగాణ-లక్ష్మణచాంద

కాంగ్రెస్ గెలుపు ఖాయమని కాంగ్రెస్ నాయకులు ఈటెల శ్రీనివాస్, అట్ల రవీందర్ అన్నారు. శుక్రవారం మండల కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. శ్రీహరిరావు గెలుపు ఆకాంక్షిస్తూ మండల కేంద్రంలోని అమ్మవారి ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ప్రతీ ఇంటికి సంక్షేమ పథకాలు చేరేలా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సమ్మెట రవి, నగేష్, గంగయ్య, శ్రీనివాస్, లింగన్న, మహిపాల్, భీమేష్ పాల్గొన్నారు.

గడప గడపకు కాంగ్రెస్ ప్రచారం



నవతెలంగాణ-సారంగాపూర్

మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీహరిరావు కుమార్తె మాధురి, జెడ్పీటీసీ రాజేశ్వర్‌రెడ్డిలు శుక్రవారం గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేపట్టారు. సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ కార్డు పత్రాన్ని చూపుతూ ప్రజల కోసం అహర్నిశలు శ్రమించి, పనేచేసే ఉద్యమనాయకుడు కుచాడి శ్రీహరిరావును నిర్మల్ ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌తోనే మనం కలలు కన్న తెలంగాణ సాకారం అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఇన్‌చార్జి బొల్లోజి నర్సయ్య, చించోలి(బి) ఎంపీటీసీ వెంకటరమణరెడ్డి, నాయకులు సాకిపెల్లి సురేందర్, మారుతీ, హాది, నవీన్, ముత్యంరెడ్డి, ఎస్కె సలీం, సుభాష్‌రెడ్డి, జాదవ్ లక్ష్మణ్ పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజా సంక్షేమమే బీఆర్ఎస్ ధ్యేయం

నవతెలంగాణ-లక్ష్మణచాంద

తెలంగాణ ప్రజా సంక్షేమమే బీఆర్ఎస్ ధ్యేయమని బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జీ అల్లోల సురేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. వినూత్న రీతిలో కనకపూర్ గ్రామంలో బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జి అల్లోల సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారాలు నిర్వహించారు. నాయకులు స్థానిక హోటల్‌కి వెళ్లి టిఫిన్ చేస్తూ ఓట్లు అభ్యర్థించారు. అన్ని వర్గాల వారిని కలిసి బీఆర్ఎస్ గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలం కన్వీనర్ కృష్ణారెడ్డి, డీసీసీబీ వైస్ చైర్మెన్ ఎర్ర రఘునందన్ రెడ్డి, జెడ్పీటీసీ ఓస రాజేశ్వర్, సర్పంచ్ సుక్కు ముత్తన్న, సత్య నారాయణ, నాయకులు వెంకట్ రాజ్, శంకర్ పాల్గొన్నారు.

సంబురాలు చేసుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-దస్తురాబాద్

ఖానాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా వెడ్మ బొజ్జు పటేల్‌ను శుక్రవారం ప్రకటించడం పట్ల మండల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. టపాసులు కాలుస్తూ సంబురాలు నిర్వహించారు. ఖానాపూర్‌లో కాంగ్రెస్ గెలుపు ఖాయమని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మల్లేష్, చంచు భూమన్న, రాజేందర్, గోపి, గోవర్ధన్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు రైతులే బుద్ధి చెబుతారు

- కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి షబ్బీర్ పాషా



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ మండల నాయకులు

నవతెలంగాణ-ఖానాపూర్‌టౌన్

టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మాట్లాడిన మాటలను వక్రీకరించి లబ్ధి పొందాలని చూస్తున్న బీఆర్ఎస్ పార్టీకి రైతులే తగిన బుద్ధి చెబుతారని కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి షబ్బీర్ పాషా అన్నారు. శుక్రవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి షబ్బీర్ పాషా, పట్టణ అధ్యక్షుడు నిమ్మల రమేష్ మాట్లాడారు. తమ నాయకుడు రేవంత్‌రెడ్డి రైతుబంధు డబ్బులను అభ్యర్థుల నామినేషన్లకు ముందే ఖాతాల్లో వేయాలని, ఎన్నికల కమిషన్‌కు విజ్ఞప్తి చేశారని తెలిపారు. ఆయన మాటలను బీఆర్ఎస్ నాయకలు వక్రీకరీంచి రాజకీయంగా లబ్ధి పొందాలని చూస్తున్నారని ఆరోపించారు. రైతులకు ఉచిత కరెంట్‌ను మొదట అమలు చేసింది, ఏక కాలంలో పంట రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని గుర్తు చేశారు. క్రమం తప్పకుండా రుణం చెల్లించిన రైతులకు రూ: 5వేలు నగదు ఇచ్చిన ఘనత కూడా కాంగ్రెస్ పార్టీదని తెలిపారు. రైతులకు బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిందేమి లేదని ఆరోపించారు. ముఖ్యమంత్రి మాటలను నమ్మి రైతులు బ్యాంకుల్లో వడ్డీ పెరిగి డిఫాల్టర్ జాబితాలో చేరారని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లలో విచ్చలవిడిగా కోతపెట్టి దోచుకున్న సంగతిని రైతులు ఇంకా మరిచిపోలేరని విమర్శించారు. తప్పుడు ప్రచారంతో లబ్ధి పొందాలని చూస్తున్న బీఆర్ఎస్ పార్టీకి రానున్న ఎన్నికల్లో రైతులు తగిన గణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు తోటసత్యం, యూసుఫ్ ఖాన్, లంబూ జహీర్, కడార్ల గంగనర్సయ్య, సలీంఖాన్, పోచంపల్లి సచిన్, మన్‌షీర్, మాసుల లక్ష్మీరాజం, సాయి తేజ, శ్రీనివాస్, షేక్ అజాన్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ రైతు వ్యతిరేక పార్టీ

- ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి



కాంగ్రెస్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి,

నవతెలంగాణ-ముధోల్

కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేక పార్టీ అని ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతుబంధును ఆపాలని ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసినట్టు ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని ఆష్ట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా మన తెలంగాణ రాష్ట్రం రైతులకు పెట్టుబడి సాయం అందిస్తున్నారని అన్నారు. దండగ అన్న వ్యవసాయాన్ని పండుగ చేసి చూపించిన సీఎం కేసీఆర్‌కు మనం అందరం రుణపడి ఉండాలని అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సీఎం కేసీఆర్ రైతుబంధు, రైతు బీమా, రైతులకు పంటలకు సరిపడా కరెంటు ఇస్తూ వారికి ఎల్లప్పుడూ నేనున్నానని భరోసానిస్తూ ముందుకు సాగుతున్నారని అన్నారు. మూడోసారి సీఎంని చేసి మన తెలంగాణ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు అఫ్రోజ్ ఖాన్, మండల రైతుబంధు అధ్యక్షుడు రామ్‌రెడ్డి, మాజీ పీఏసీఎస్ చైర్మెన్ సురేందర్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు సయ్యద్ ఖాలిద్, సర్పంచ్ సుకన్య రమేష్, ఎంపీటీసీ సునిత పోశెట్టి, నాయకులు రవింధర్ రెడ్డి, బోయిడి అనిల్, పోతన్న యాదవ్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

హరీశ్‌రావు సభ ఏర్పాట్లను సమీక్షించిన ఎమ్మెల్యే



సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జోగు రామన్న, అనిల్ జాదవ్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌అర్బన్

నేటి ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొననున్న మంత్రి హరీశ్‌రావు సభ ఏర్పాట్లను శుక్రవారం ఎమ్మెల్యే జోగు రామన్న పరిశీలించారు. ఈ మేరకు స్థానిక డైట్ మైదానంలో ఏర్పాటు చేసిన ఏర్పాట్లను బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి హరీశ్‌రావు పర్యటన సందర్భంగా పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో భాగంగా మంత్రి కార్యకర్తలకు దిశానిర్దేశం చేయనున్నారని వివరించారు. ఈ నేపథ్యంలో సభలో పాల్గొనే కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని చర్యలను చేపట్టాలని శ్రేణులకు సూచించారు. మావల నుంచి భారీ బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్టు తెలిపారు. పట్టణ ప్రధాన వీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించిన అనంతరం సభ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని, కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఆయన వెంట ఆయన వెంట బోథ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్, డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డి, ఎంపీపీ తుల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు అలాల్ అజయ్, నాయకులు సాజీదోద్దీన్, అశ్రాఫ్ ఉన్నారు.

చిన్నారుల బతుకు ఛిద్రం

- వీధి బాలల పరిస్థితి మరీ దారుణం
- రోడ్డు ప్రమాదాలకు గురవుతున్న బాలలు
- ప్రభుత్వాలా వైఫల్యమా..? అధికారుల నిర్లక్ష్యమా..?


రోడ్లపై తిరుగుతున్న బాలలు

నవతెలంగాణ-ఇచ్చోడ

బాల్యం తిరిగిరానిది. ఆటపాటలతో, అమ్మానాన్నల ముద్దుమురిపాలతో చెంగు చెంగున ఎగిరే లేడి కూనల్లాగా ఉండే బాల్యం ఎంతో మధురంగా ఉంటుంది. కానీ కొంత మంది పిల్లలు ఈ మధురానుభూతులకు దూరమవుతున్నారు. తల్లిదండ్రులు లేని అనాథలు, భిక్షాటన చేసే పిల్లలు, ఇంటి నుంచి పారిపోయిన, తప్పిపోయిన పిల్లలకు ఈ కమ్మని బాల్యాన్ని అనుభవించే అదృష్టం దొరకదు. వారి జీవితాలు చిన్న వయస్సులోనే మసి బారిపోతున్నాయి. మండల కేంద్రంలో వీధి బాలలు ఎక్కువగా కనిపిస్తున్నారు. వీరిని ఆదుకునేలా ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు పని చేస్తున్నా పూర్తిగా నివారించలేకపోతున్నారని చెప్పొచ్చు.

చట్టాలు, పథకాలు ఎన్నో.. అమలేదీ..?

వీధి బాలలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడంతో పాటు వారికి సౌకర్యాలు కల్పించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పథకాలు అమలు చేస్తున్నాయి. కానీ వాటి అమలుపైనే చిత్తశుద్ధి లోపిస్తోంది. నామమాత్రపు సమీక్షలతో చేతులు దులుపుకుంటున్నారు. బాలకార్మికులను అధికారులు సంవత్సరంలో ఒకసారి బడిలో చేర్పించి మిన్నకుండిపోతున్నారు. వారు చదువుతున్నారా..? లేదా..? వారి పరిస్థితి ఎలా ఉందో కూడా చూడడం లేదనే విమర్శలు ఉన్నాయి. చిన్నారులు రోడ్డుపై చెత్త ఏరుకోవడం, హోటల్, మెకానిక్ షాపుల్లో పని చేయడం, వ్యవసాయ కూలీలుగా బతుకులీడుస్తున్నారు. బాల కార్మిక చట్టం ప్రకారం 14 సంవత్సరాల్లోపు పిల్లలను పనిలో పెట్టుకోవడం నేరం. 1986లో మార్పులు తీసుకొచ్చి ప్రస్తుతం ఉండే చట్టంలో 14 సంవత్సరాల్లోపు పిల్లలు షాపులు, ఇతర ప్రదేశాల్లో పనిచేయ కూడదనే నిబంధనలున్నాయి. పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. పల్లెల్లో సీజన్‌ల వారీగా వచ్చే పంటలు పత్తి ఇతర పంటపొలాల్లోకి చిన్నారులు పనికి వెళ్తున్నారు. నెలకు రూ.12 నుంచి రూ.16వేల వరకు కూలీ వస్తుందనే ఆశాతో పంపిస్తున్నట్లు తెలుస్తోంది. అక్షరాస్యత శాతంలో మార్పు వచ్చే వరకు తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, ప్రభుత్వం తల్లిదండ్రులకు సహకారం అందించి వసతులు కల్పించాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

కలిచి వేసిన బాలుడి మృతి

ఇటీవల నేరడిగొండ మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో బాలుడి మృతి ప్రతి ఒక్కరినీ కలిచివేసింది. మండల కేంద్రానికి పొట్టకూటికోసం భిక్షాటనకు తల్లి, చెల్లితో వచ్చిన బాలుడు ఒక వీధి నుండి మరో వీధికి వెళ్లడానికి ప్రయత్నం చేస్తున్న సమయంలో కారు ఢీకొని మృతి చెందాడు. ఆదిలాబాద్‌లోని కేఆర్‌కే కాలనీకి చెందిన నాగబోతుల రమేష్(10) కళ్లముందే మృతి చెందాడు. దీంతో తల్లి, చెల్లి విలపించిన తీరు పలువురిని కంటతడి పెట్టించింది. ఆ బాలుడి మృతికి కారణం ప్రభుత్వ వైఫల్యామా..? లేక అధికారులు నిర్లక్ష్యమా..? అనేది మాత్రం తెలియడం లేదు.


నేరడిగొండ రోడ్డు ప్రమాదంలో మరణించిన బాలుడు(ఫైల్)


పొలంలో పని చేస్తున్న బాలలు

ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్

ఎన్నికల విధులను అధికారులు బాధ్యతాయుతంగా నిర్వహిస్తూ, పకడ్బందీగా ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్‌లోని సింగరేణి అతిథి గృహంలో అదనపు డీజీపీ సంజయ్‌కుమార్‌జైన్‌తో కలిసి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్లు, సీపీ,, అదనపు కలెక్టర్లతో సమావేశం నిర్వహించారు. జిల్లాల వారీగా నియోజకవర్గాల్లో తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయ ఆవరణలో స్వీప్ యాక్టివిటీల్లో భాగంగా ప్రజలను చైతన్య పరిచేందుకు జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో "ఐవోట్ ఫార్ షూర్" అనే నినాదంతో కొనసాగుతున్న కళాజాత కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎన్నికల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించాలని వికాస్ రాజ్ అన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతీయువకులు ఓటర్లుగా నమోదు చేసుకునేల విస్తృంగా అవగాహన చేపట్టాలని ఆదేశించారు. అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరించే సమయంలో నిబంధనలు పాటిస్తూ నామినేషన్ పత్రాలను పూర్తిగా పరిశీలించాలన్నారు. సి-విజిల్లో అందిన ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో వేగంగా పరిష్కరించాలని, పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ బదావత్ సంతోష్, రామగుండం సీపీ రాజేశ్వరీ, జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, డీసీపీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్‌తో కలిసి ఓటరు ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్ జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లు రాహుల్ రాజ్, జొర్కడే హేమంత్ సహదేవరావు, ఆశిష్ సంగ్వాన్, ఆదిలాబాద్, ఆసీఫాబాద్, నిర్మల్ ఎస్పీలు ఉదయ్ కుమార్, సురేష్ కుమార్, చల్లా ప్రవీణ కుమార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి

గోండుల ఆరాధ్యదైవం కుమురంభీం వర్ధంతి

నవతెలంగాణ-సారంగాపూర్

మండల కేంద్రంతో పాటు స్వర్ణ, గ్రామాల్లో శుక్రవారం ఆదివాసీలు, నాయక్ పోడ్ సంఘం ఆధ్వర్యంలో కుమురంభీం 75వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, ఆదివాసీ జెండాను ఎగురవేశారు. అనంతరం వారు మాట్లాడారు. కుమురంభీం నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడి పెత్తందారుల ఆధిపత్యాన్ని అడ్డుకున్న అడవి సింహం జల్.. జంగల్.. జమీన్.. కోసం ఉద్యమ జ్వాల రగిలించిన విప్లవ యోధుడు కుమురంభీం గిరిజన అభ్యున్నతి కోసం 39 ఎండ్లకే మృత్యువును ముద్దాడిన మహావీరుడు అని అన్నారు. ఆయన స్ఫూర్తితో ఆదివాసీ హక్కుల సాధన కోసం ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసులు నాగోరావు, జంగు, సోనేరావు పాల్గొన్నారు.

రైతు లాభదాయకత పెంపొందించేందుకే సదస్సు

నవతెలంగాణ - కాగజ్‌నగర్ రూరల్



రైతు లాభదాయకత పెంపొందించేందుకే రైతు అవగాహన, శిక్షణ సదస్సులు నిర్వహిస్తున్నట్టు ఎక్స్‌టెన్షన్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూట్(ఈఈఐ) డైరెక్టర్ డాక్టర్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. నజ్రూల్‌నగర్‌లో శుక్రవారం ఈఈఐ, ఎవర్ గ్రీన్ ఎనర్జి ఎంటర్‌ప్రైజెస్ ఆధ్వర్యంలో రైతు సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్మోహన్‌రెడ్డి సహజ వ్యవసాయం, ఉత్పత్తులను వినియోగించే దిశగా ఉత్పత్తిదారులను, వినియోగదారులను ప్రోత్సహించడంపై అవగాహన కల్పించారు. సహజ వ్యవసాయం, ఉత్పత్తిని పెంచడానికి, స్థిరత్వాన్ని సాధించడానికి, నీటిని ఆదా చేయడానికి, నేల ఆరోగ్యం, వ్యవసాయ భూమి పర్యావరణ వ్యవస్థను మెరుగుపరిచేలా సాగు ఉండాలన్నారు. రైతులకు మట్టి నమూనా సేకరణ, భూసార పరీక్షల ఆవశ్యకత, వాతావరణ సంబంధిత సమాచార విస్తరణ, వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా రైతులు శాస్త్రవేత్తలతో చర్చించే సదుపాయం, వ్యవసాయంలో డ్రోన్ పద్ధతి వినియోగంపై అవగాహన, మార్కెటింగ్ సమాచార విస్తరణపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొబైల్ అగ్రి సపోర్టు సర్వీసెస్ సేవలను అందించే వ్యాన్‌ను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఈఈఐ అధికారులు డాక్టర్ శిరీష, ఈఈఈఐపీఎల్ డాక్టర్ ప్రసాదరావు, జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసరావు, లీడ్ జిల్లా మేనేజర్ హనుమంతరావు, ఏడీఏ క్రిష్ణారెడ్డి, ఏఓ రామక్రిష్ణ, హెచ్ఓ శాంతిప్రియ, కిసాన్ లింక్ అధికారి రమణరావు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ శివక్రిష్ణ పాల్గొన్నారు.

ధర్మ సమాజ్ పార్టీ గడపగడప ప్రచారం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

ధర్మసమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గణేష్ మహారాజ్ శుక్రవారం మావల మండలం బట్టిసావర్గాం పంచాయతీ పరిధిలోని దుబ్బగూడలో గడపగడప ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్పు కోసం టార్చ్‌లైట్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీలను చూశామన్నారు. సమాజ మార్పుకు డీఎస్పీ అభ్యర్థిని గెలిపించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు శ్రీనివాస్, చక్రవర్తి, జైనథ్ మండల నాయకులు బర్కుంటి రాజీవ్, బట్టిసావర్గాం గ్రామస్తులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో వడ్డెర సంఘం నాయకుల చేరిక

నవతెలంగాణ-ఉట్నూర్



బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మండల వడ్డెర సంఘ నాయకులు నర్సయ్య, సాయన్న, రాజన్న, గంగన్న, రాజ్‌కుమార్, వినయ్, తిమ్మయ్య, ఈశ్వర్ శుక్రవారం ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్ నాయక్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జాన్సన్ నాయక్ మాట్లాడుతూ కేసీఆర్ సీఎం అయ్యాక పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివృద్ధికి నిత్యం కృషి చేస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

ఆటో బోల్తా మహిళాకు గాయాలు

నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

మండలంలోని ఖండాల గ్రామం నుంచి ఆదిలాబాద్‌కు వెళ్తున్న సమయంలో ఆటో అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ఘటన ఖండాల గ్రామంలో చోటుచేసుకోక వృద్ధ మహిళాతో పాటు డ్రైవర్‌కు స్వల్ప గాయలైనట్లు గ్రామస్తులు తెలిపారు. మహిళాను చికిత్స నిమిత్తం జిల్లా రిమ్స్‌కు తరలించారు.

టీబీపై క్షేత్ర స్థాయిలో అవగాహన

నవతెలంగాణ-ఇచ్చోడ



మండల కేంద్రంలోని దేశ్‌ముఖ్ నగర్‌లో ఇంటింటికి వెళ్లి టిబి వ్యాధిపై మండల వైద్యులు సాగర్ సిబ్బందితో కలిసి అవగాహన కల్పించారు. ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సాగర్ మాట్లాడుతూ వారం రోజులు దగ్గు ఉంటే తేమడ పరీక్ష చేయించుకోవాలన్నారు. జ్వరం, రాత్రి చెమటలు, బలహీనత, బరువు తగ్గడం, దగ్గు(కపంతో), రక్తం దగ్గు, ఛాతి నొప్పి, చలి ఉంటే టీబీ లక్షలున్నట్టు గుర్తించాలన్నారు. ఈ సందర్భంగా వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్, ప్రోటీన్ పౌడర్, గుడ్లు, కందిపప్పు, బెల్లం, పల్లీలు అందించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది రాజుబాయి, కళావతి, ఉత్తం సింగ్, రాథోడ్ కైలాష్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీలకు ఓటమి భయం పట్టుకుంది : రామన్న

నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

ఓటమి భయంతో సంక్షేమ పథకాలు నిలిపేసేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తోందని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. బీఆర్ఎస్ యువ నాయకులు గణేష్ నాయుడు ఆధ్వర్యంలో చేరికల కార్యక్రమం చేపట్టారు. ఆదిలాబాద్ రూరల్ మండలం అంకోలి గ్రామానికి చెందిన తిలక్, రాహుల్, గణేష్ బిజెపికి స్వస్తి చెప్పి సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ బీఆర్ఎస్‌లో చేరారు. వీరితో పాటు మరో వందమంది యువకులకు పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూమన్న, గంగయ్య యాదవ్, రమణ పాల్గొన్నారు.

మరోసారి సీఎం అయ్యేంత వరకు చెప్పులు వేసుకోను..

నవతెలంగాణ-తాంసి

మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యేంత వరకు కాళ్లకు చెప్పులు వేసుకోనని ఓ యువకుడు ప్రతినబూనాడు. భీంపూర్ మండలంలోని అంతర్గాం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువనాయకుడు బక్కి కపిల్ యాదవ్ కేసీఆర్‌కు విరాభిమాని. దేవి శరన్నవరాత్రి రోజుల్లో దుర్గామాతను కేసీఆర్ సీఎంగా మూడోసారి అయ్యేంత వరకు కాళ్లకు చెప్పులు వేసుకోనని వేడుకున్నారు. అప్పటి నుంచి చెప్పులు లేకుండా బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోసం మండలంలో ప్రచారం చేస్తూ తన వంతు పాత్రపోషిస్తున్నాడు.

ఇంటింటికీ బీఆర్ఎస్ విస్తృత ప్రచారం



నవతెలంగాణ-బాసర

మండల కేంద్రంలోని టాక్లి దొడాపూర్ గ్రామాలలో శుక్రవారం బీఆర్ఎస్ అభ్యర్థి విఠల్‌రెడ్డి తరపున విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు ఇంటింటికి తిరుగుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు, ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి పనుల గురించి ప్రజలకు వివరించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే విఠల్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు వెంకటేష్‌గౌడ్, వైస్ ఎంపీపీ నర్సింగ్ రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుధాకర్‌రావు, పీఏసీఎస్ డైరెక్టర్ రమేష్ రావు, బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ కోర్వ శ్యాం, మండల కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అలీ, జిడ్డు మల్లయ్య యాదవ్, లాల్మియా పాల్గొన్నారు.

కేసీఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా



నవతెలంగాణ-బోథ్

కేసీఆర్ బీమా ప్రతి ఇంటికి బీమా అని జెడ్పీటీసీ సంధ్యారాణి అన్నారు. మండల కేంద్రంతో పాటు కనుగుట్ట సొనాల గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేదవారి కుటుంబాలకు ప్రత్యేక పథకాలను ఏర్పాటు చేస్తూ ప్రతి లబ్ధిదారులకు అందే విధంగా చూడాలని పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. అలాగే ఎన్నికల్లో నియోజకవర్గ అభ్యర్థి అనిల్ జాదవ్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాల గురించి ప్రతి ఇంటికి వెళ్లి వివరించాలని సూచించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ నారాయణరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఎలక రాజు, సొనాల సర్పంచ్ చెట్లపల్లి సదానందం, నాయకులు రమణగౌడ్, రవీందర్ యాదవ్, భీమ బుచ్చన్న, సత్యనారాయణ, దేవిదాస్, రఫీ, శ్రీధర్‌రెడ్డి, నరేందర్, జీవన్ పాల్గొన్నారు.

నేడు బాసర ఆలయం మూసివేత

నవతెలంగాణ-బాసర

పాక్షిక చంద్ర గ్రహణాన్ని పురస్కరించుకొని శనివారం మధ్యాహ్నం నుంచి బాసర ఆలయాన్ని మూసివేస్తున్నట్టు ఆలయ ప్రధాన అర్చకులు సంజీవ్ పూజారి ఓ ప్రకటనలో తెలిపారు. ఆదివారం తెల్లవారుజామున నాలుగు గంటలకు అమ్మవారి ఆలయాలతో పాటు ఉప ఆలయాలను గంగాజలంతో సంప్రోక్షణ చేసి అభిషేక పూజలు నిర్వహించి, భక్తులకు దర్శన అక్షరాభ్యాస పూజలను నిర్వహించనున్నట్టు తెలిపారు.

ప్రజల ఆకాంక్షలే సీఎం కేసీఆర్ పాలన

- బీజేపీని ప్రజలు నమ్మే పరిస్థితి లేదు
- మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి



మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డికి మంగళహారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు

నవతెలంగాణ-నిర్మల్

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సీఎం కేసీఆర్ పరిపాలన కొనసాగిస్తున్నారని మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నిర్మల్ పట్టణంలోని బంగల్‌పేట్ నుంచి మంత్రి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. పలు వార్డుల్లో ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వృద్ధులను, మహిళలను ఆప్యాయంగా పలుకరిస్తూ, అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు కేసీఆర్ మేనిఫెస్టోను వివరించారు. మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని అభ్యర్థించారు. అంతకుముందు ఇంద్రకరణ్‌రెడ్డి ప్రచార రథంలో బంగల్‌పేట్‌కు రాగా బీఆర్ఎస్ శ్రేణులు బైక్ ర్యాలీగా ఆయన వెంట వచ్చారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ప్రజల సంక్షేమానికి సీఎం కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోలో ఉన్న హామీలను తప్పకుండా అమలు చేస్తామన్నారు. కేసీఆర్ భరోసా పేరుతో ప్రవేశపెట్టిన బీఆర్ఎస్ మేనిఫెస్టోకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో 93 లక్షల మంది రేషన్ కార్డుదారులకు బీమా సౌకర్యం, సన్న బియ్యం, సౌభాగ్య లక్ష్మి కింద రూ.3వేలు భృతి, రూ.400లకే సిలిండర్, రైతుబంధు, ఆసరా పింఛన్ల పెంపు వంటి పథకాలను ప్రతి ఇంటికెళ్లి వివరిస్తూ ఓట్లు అడగాలని బీఆర్ఎస్ క్యాడర్‌కు పిలుపునిచ్చారు. రైతుబంధు ఆపాలని కుట్రలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్తుతారని వెల్లడించారు. రైతు వ్యతిరేక కాంగ్రెస్‌ని అడుగడుగునా నిలదీయాలని కోరారు. కాంగ్రెస్ మేనిఫెస్టోను ప్రజలు నమ్మరని స్పష్టం చేశారు. నిర్మల్ కాంగ్రెస్ స్థానిక అభ్యర్థికి 15 ఏండ్లుగా నియోజకవర్గం గుర్తుకు రాలేదని అన్నారు. ఇన్నేండ్లు ఆయన ఎక్కడ దాక్కున్నారని ప్రశ్నించారు. ఇక బీజేపీ కేవలం మతం ఆధారంగా ఓట్లు దండుకోవాలని చేస్తుందని అన్నారు. ప్రజలు బీజేపీని నమ్మే పరిస్థితి లేదని స్పష్టం చేశారు.

మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న మంత్రి...

అంతకుముందు బంగల్‌పేట్‌లోని మహాలక్ష్మి అమ్మవారిని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి దర్శించుకుని, ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'ప్రభుత్వ సాయం పొందినవారు కారుగుర్తును మరిచిపోరు'



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జోగు రామన్న

నవతెలంగాణ-తాంసి

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలతో సాయం పొందిన కుటుంబాలు కారుగుర్తును ఎలా మరిచిపోతారని అదిలాబాద్ ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జోగు రామన్న, బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గోడం నగేష్ అన్నారు. శుక్రవారం భీంపూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అనిల్ జాదవ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల స్థాయి సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మొదటగా నిపాని గ్రామం నుంచి మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం సమావేశంలో వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కేసీఆర్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని అన్నారు. ప్రభుత్వ సాయం పొందిన ప్రతి కుటుంబం కారుగుర్తును ఎలా మరిచిపోతారని అన్నారు. అలాంటి వారిని ఓటు వేయమని అడిగే హక్కు మనకే ఉందని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు హక్కు లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రైతు ద్రోహి రైతులకు మూడు గంటల విద్యుత్ సరిపోతుందని అన్నాడు. రైతులకు ఇరవై నాలుగు గంటలు ఉచిత విద్యుత్ ఇచ్చే ప్రభుత్వం కావాలా మూడు గంటల విద్యుత్ ఇచ్చే ప్రభుత్వం కావాలో మీరే నిర్ణయించుకోవాలని అన్నారు. బీజేపీ పార్టీకి మన బోథ్ నియోజకవర్గంలో తిరిగే దైర్యం లేదని అన్నారు. బెల్సర్‌రాంపూర్, భీంపూర్ గ్రామాలకు చెందిన బీజేపీ కాంగ్రెస్ పార్టీకి చెందిన యాభై మంది యువకులు పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజా రెడ్డి, జెడ్పీటీసీలు సుధాకర్, రాజు, ఎంపీపీ రత్నప్రభ సంతోష్, కన్వీనర్ నాగయ్య, సర్పంచ్ లింబాజి నాయకులు లస్మన్న, సంజీవ్‌రెడ్డి, అనిల్, ఆఫ్రోజ్, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనకు చరమగీతం పాడాలి

- నిర్మల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీహరిరావు



కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీహరిరావు

నవతెలంగాణ-నిర్మల్

అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన కేసీఆర్ పాలనకు చరమగీతం పాడాలని నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూచాడి శ్రీహరిరావు అన్నారు. శుక్రవారం నర్సాపూర్(జి) మండలంలోని టెంబుర్ని గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్‌వి మాటలు తప్ప చేసింది ఏమీ లేదని అన్నారు. రాష్ట్రాన్ని దోచుకొని తింటూ ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. సీఎం కేసీఆర్ అధికారం కోసం ఏమైనా చేస్తాడని, వాడుకొని వదిలేయడం నైజమని మండిపడ్డారు. ఉద్యమకారుల వల్ల తెలంగాణ వస్తే అధికారం అనుభవిస్తున్నది మాత్రం కేసీఆర్ కుటుంబమని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు రెండు ఒక్కటేనని ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని అన్నారు. సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలతో గ్రామాలలో కాంగ్రెస్ పార్టీకి మంచి ఆదరణ లభిస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఒక అవకాశం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ 6
కుమురంభీం ఆసిఫాబాద్
శనివారం అక్టోబర్, 28 2023

గ్రామ ప్రజలు సహకరించాలి : ఎస్సై సతీష్

నవతెలంగాణ-జన్నారం
అసెంబ్లీ ఎన్నికలు సజావుగా నిర్వహించేల ప్రజలు సహకరించాలని ఎస్సై సతీష్ అన్నారు. శుక్రవారం రాత్రి మండలంలోని తిమ్మాపూర్ గ్రామపంచాయతీలో గ్రామ యువకులు, గ్రామస్తులకు ఎన్నికల నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఎన్నికల సమయంలో కేసులైయితే ప్రతిసారి పోలీస్ స్టేషన్‌లో బైండోవర్ చేయడం జరుగుతుందన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గ్రామస్తులు ఎన్నికలలో పాల్గొని పోలీసులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ జాడిగంగాధర్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ అధికారుల దాడుల్లో నాటుసారా పట్టివేత


స్వాధీనం చేసుకున్న నాటుసారా, పటిక

నవతెలంగాణ-కాగజ్‌నగర్
చింతలమానెపల్లి మండలం లంబడిహేటి గ్రామంలో శుక్రవారం ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 10 లీటర్ల నాటుసారా, సారా తయారీకి వినియోగించే 250కిలోల పటిక స్వాధీనం చేసుకున్నారు. దీనిని తయారు చేస్తున్న జర్పుల స్వరూపపై కేసు నమోదు చేసినట్టు ఎక్సైజ్ సీఐ మంగమ్మ తెలిపారు. గ్రామ శివారులో 400 లీటర్ల బెల్లం పానకం కూడా ధ్వంసం చేశామని, ఎన్నికల నేపథ్యంలో ఈ దాడులు చేసినట్టు తెలిపారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్సైలు బి రాజేందర్, స్వాతి, కిషన్, చింతలమానెపల్లి పోలీసులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టం

- ఆసిఫాబాద్ ఎస్పీ సురేష్ కుమార్


వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్పీ సురేష్ కుమార్

నవతెలంగాణ-ఆసిఫాబాద్
శాసనసభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని చెక్‌పోస్టులను సందర్శించి సిబ్బంది పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమంగా జిల్లాలో నగదు, మద్యం రాకుండా చెక్‌పోస్టుల వద్ద గట్టి నిఘా పెట్టామన్నారు. ప్రజలు రూ.50వేల కంటే ఎక్కువ నగదు, బంగారం, ఇతర వస్తువులను తీసుకెళ్లేవారు ఆధారాలను చూపాలన్నారు. ఆధారాలు లేని వాటిని సీజ్ చేస్తామని హెచ్చరించారు. జిల్లాలో ఇప్పటివరకు 1122.24 లీటర్ల మద్యాన్ని స్వాధినం చేసుకున్నామని, విలువ రూ.6,41,474 ఉంటుందని, రూ.కోటి67 లక్షల 88,386 నగదు, రూ. 3లక్ష 19,982 విలువ గల 182 ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. రూ.7000 విలువ గల 100 టిఫిన్ బాక్స్‌లు సీజ్ చేశామన్నారు. 1465 మందిని తహసీల్దార్ల ఎదుట బైండోవర్ చేశామన్నారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు వినియోగించుకునేలా అన్ని చర్యలు తీసుకున్నామన్నారు.

గంజాయి పట్టివేత


వివరాలు వెల్లడిస్తున్న ఎస్సై బన్సీలాల్

నవ తెలంగాణ-తాండూర్
బెల్లంపల్లి పట్టణంలోని కన్నాలబస్తి పోచమ్మ ఆలయ సమీపంలో పెరికపల్లి గ్రామానికి చెందిన సింగతి సురేందర్ గంజాయి సేవిస్తుండగా పట్టుకొని అతని వద్ద నుంచి 150 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నామని వన్ టౌన్ ఎస్సై బన్సీలాల్ తెలిపారు. సురేందర్‌ను విచారించడంతో కొంత కాలంగా బాలార్ష నుండి తక్కువ ధరకు గంజాయి తీసుకువచ్చి యువకులకు ఎక్కువ రేటుకు విక్రయించడంతో పాటు సేవిస్తున్నట్టు తెలిసిందన్నారు. సురేందర్‌ను స్టేషన్‌కు తీసుకువచ్చి కేసు నమోదు చేసినట్టు తెలిపారు. గంజాయి సరఫరా చేసిన, సేవించిన వారిపై కేసు నమోదుతో పాటు పీడీ యాక్టు పెడుతామని హెచ్చరించారు.

సంక్షేమ పథకాల అమలు బీఆర్ఎస్‌తోనే సాధ్యం


మాట్లాడుతున్న క్రిస్టియన్ ఫైనాన్షియల్ చైర్మెన్ డా. రాజేశ్వర్‌రావు

నవతెలంగాణ-ఆసిఫాబాద్
రాష్ట్రంలో అన్ని వర్గాలకు సమృద్ధిగా సంక్షేమ పథకాలు అమలు చేయడం తమ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని రాష్ట్ర క్రిస్టియన్ ఫైనాన్షియల్ చైర్మెన్ డాక్టర్ రాజేశ్వరరావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నియోజకవర్గ అభ్యర్థి కోవలక్ష్మి క్యాంప్ కార్యాలయంలో క్రిస్టియన్ మత పెద్దలతో సమ్మేళనంలో ఎమ్మెల్యే ఆత్రం సక్కుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమానికి తమ ప్రభుత్వం కృషి చేసిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ఏ ప్రభుత్వం కూడా ఇన్ని సంక్షేమ పథకాలు అమలు చేయలేదన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థికి మద్దతు తెలిపి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం పాస్టర్లు ప్రత్యేక ప్రార్ధన నిర్వహించి, కోవలక్ష్మికి మద్దతు తెలుపుతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి కోవలక్ష్మిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో కుమురం భీం పాస్టర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గోగు రాజారత్నం, కార్యదర్శి పొన్నాల నారాయణ, జయరాజు, తిమోతి, ఇర్మియ, జాషువా, ప్రమోద్, ఉప్పరి నగేష్, మంచిర్యాల క్రిష్టియన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సామ్యూల్ పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలకు సిద్ధం


బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు

నవతెలంగాణ-సిర్పూర్(టి)
ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా సన్నద్ధంగా ఉన్నామని సీఐ సాదిక్‌పాషా, ఎస్సై దీకొండ రమేష్ తెలిపారు. శుక్రవారం పోలీస్‌స్టేషన్ నుంచి గోవింద్‌పూర్ శివాజీ విగ్రహం వరకు సీఆర్‌పీఎఫ్ దళాలతో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిర్పూర్ నియోజకవర్గంలో ఎన్నికలను ప్రశాంత వాతావరణం, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. అపరిచిత వ్యక్తులు తమ గ్రామాల్లో తిరిగితే వెంటనే పోలీస్‌లకు తెలియజేసి సహకరించాలన్నారు.

క్రైస్తవుల సమస్యల పరిష్కారానికి కృషి

నవతెలంగాణ-కాగజ్‌నగర్
క్రైస్తవులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలంగాణ క్రైస్తవ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్ డి రాజేశ్వర్‌రావు అన్నారు. శుక్రవారం కాగజ్‌నగర్‌లోని బంధన్ ఫంక్షన్ హాలులో నిర్వహించిన క్రైస్తవ ఆత్మీయ సమ్మేళనానికి ఆయన హాజరయ్యారు. చైర్మెన్ హోదాలో తొలిసారి కాగజ్‌నగర్ వచ్చిన ఆయనను స్థానిక ఘనంగా సత్కరించారు. దీనికి ముందు పాస్టర్స్ ఫెలోషిప్ నాయకులు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. రాబోయే ప్రభుత్వంలోనైనా సమస్యలు పరిష్కరించే విధంగా చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిర్పూరు నియోజకవర్గ పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు ఎండి.విల్‌ఫ్రెడ్, ఉపాధ్యక్షులు కె.యేసుకుమార్, ప్రధానకార్యదర్శి మోజెస్, కోశాధికారి సుకుమార్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఘాట్ రోడ్డులో ఆటో బోల్తా


క్షతగాత్రులను తరలిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-కెరమెరి
ఆసిఫాబాద్ నుండి జైనూర్‌కు వెళ్లే క్రమంలో కెరమెరి ఘాట్ రోడ్డులో ఆటో బోల్తా కొట్టింది. శుక్రవారం ఘాట్ రోడ్డులోని చింతకర్ర క్రాస్ రోడ్డు వద్ద ప్రమాదవశత్తు ఆటో బోల్తా పడి డ్రైవర్‌కు గాయాలయ్యాయి. ఎన్నికల ప్రచారం ముగించుకొని జైనూర్ నుంచి వస్తున్న కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు విశ్వ ప్రసాద్, నాయకులు అజ్మీరా శ్యామ్ నాయక్ గాయపడిన వారిని హుటాహుటిన అంబులెన్స్‌లో జైనూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

బీసీలకు ప్రాధాన్యత ఇవ్వకుంటే ఎన్నికల్లో సత్తా చాటుతాం


సమావేశంలో అభివాదం చేస్తున్న బీసీ సంఘం నాయకులు

నవతెలంగాణ-ఆసిఫాబాద్
బీసీలకు ప్రాధాన్యత ఇవ్వకుంటే రానున్న ఎన్నికల్లో బీసీల సత్తా చాటుతామని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ రూప్నర్ రమేష్ అన్నారు. శుక్రవారం బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో బీసీల ఆత్మీయ సమ్మేళనానికి అనుబంధంగా కుల సంఘాలతో కలిసి సన్నాహక సమావేశం నిర్వహించారు. కుల సంఘాల నాయకుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. బీసీలకు జరుగుతున్న అన్యాయాలపై చర్చించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన బీసీలు మాత్రం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. జిల్లాలో బీసీలను కేవలం ఓట్లు వేసే యంత్రాలు గానే చూస్తున్నారే తప్ప సంక్షేమం, అభివృద్ధికి కృషిచేసే వారే లేరన్నారు. బీసీలంతా ఐక్యమై రానున్న ఎన్నికల్లో ప్రాధాన్యత ఇవ్వని పార్టీలకు గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా కేంద్రంలో సంఘ భవనానికి స్థలంతో పాటు, బీసీ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో కొండా లక్ష్మణ్ బాపూజీ, మహాత్మ జ్యోతి పూలే దంపతులు, చాకలి ఐలమ్మ, సంత్ జగన్నాథ్ మహరాజ్, సర్దార్ సర్వాయి పాపన్న, వాల్మీకి బోయల కాంస్య విగ్రహాలు ఏర్పాటు చేయాలన్నారు. రానున్న ఎన్నికల్లో స్పష్టమైన హమీ ఇచ్చిన నాయకులకు జిల్లాలో మద్దతు తెలుపుతామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గాజుల జక్కయ్య, ఉపాధ్యక్షులు పురుషోత్తం బాలేష్, రాజ్యాధికార పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కోట వెంకన్న వివిధ సంఘాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మంచిర్యాల
శనివారం అక్టోబర్, 28 2023

ప్రచారం మొదలుపెట్టిన బాల్క సుమన్

నవతెలంగాణ-రామకృష్ణాపూర్

బీఆర్ఎస్ అభ్యర్థి చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్ తన ప్రచారాన్ని మొదలు పెట్టారు. శుక్రవారం మందమర్రి పట్టణంలోని శ్రీ పంచముఖి హనుమాన్ దేవాలయంలో పూజలు చేసి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. 7వ వార్డు పరిధిలోని పాలచెట్టు ఏరియాలో ఇంటింటి తిరుగుతూ మేనిఫెస్టో వివరిస్తు ఓట్లను అభ్యర్థించారు.

7న పట్టణంలోని సింగరేణి హైస్కూల్ మైదానంలో నిర్వహించే సభకు అధినేత కేసీఆర్ హాజరుకానున్న నేపథ్యంలో సభాస్థలిని పరిశీలించారు.

రక్షణతో కూడిన ఉత్పత్తి చేయాలి



బహుమతులను ప్రదానం చేస్తున్న జీఎం నాగేశ్వర్‌రావు

నవతెలంగాణ-కాసిపేట

రక్షణ తో కూడిన ఉత్పత్తి చేయాలని, ప్రమాదాల బారిన పడకుండా జీవితాన్ని గడపాలని జీఎం, రక్షణ తనిఖీ కమిటీ కన్వీనర్ జి.నాగేశ్వరరావు అన్నారు. కాసిపేట గనిపై శుక్రవారం 54వ రక్షణ పక్షోత్సవాలను అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా రక్షణ తనిఖీ కమిటీని ఉద్యోగులు ప్రధాన ద్వారం నుంచి జాతీయ, రక్షణ జెండాలతో బైక్ ర్యాలీ చేపట్టారు. బాణసంచాలను కాలుస్తు కమిటీ సభ్యులకు బ్యాండ్ మేళా నడుమ వేదిక వద్దకు ఆహ్వానించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో కన్వీనర్ జి.నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉద్యోగులు ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు, గుండె సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారు. హెల్మెట్ లేని కారణంగా ప్రమాదాలకు గురై మరణిస్తున్నారని తెలిపారు. నిత్యం ఆరోగ్యంగా ఉండేందుకు పౌష్టికాహారం, వ్యాయామం చేయాలన్నారు. దీని వల్ల వ్యాధులు రాకుండా రక్షణగా ఉంటారన్నారు. ఇన్‌చార్జి జనరల్ మేనేజర్ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రక్షణ జీవితంలో ఒక భాగం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కేకే గ్రూపు ఏజెంట్ రామ దాసు, మేనేజర్ అల్లావుద్దీన్, ఏరియా రక్షణ అధికారులు రవీందర్, సునీల్, ఏరియా ఇంజనీర్ రాం ప్రసాద్, తనిఖీ బృందం సభ్యులు ప్రవీణ్ విక్రమ్, సాయినాథ్, శ్రీనివాసులు, ప్రదీప్ కుమార్, జయంత్ కుమార్, తిరుపతి పాల్గొన్నారు.

ఉద్యోగులకు బహుమతులు ప్రదానం

ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు జనరల్ మేనేజర్ జి. నాగేశ్వరరావు, ఇన్‌చార్జి జనరల్ మేనేజర్ రాజేశ్వర్ రెడ్డి, ఏజెంట్ రామదాసుల చేతుల మీదుగా బహుమతులను అందించారు. కాసిపేట గని సింగరేణి స్థాయి హాలేజీ విభాగంలో మొదటి బహుమతి, సేఫ్టీ ఆపరేషన్ ప్రొసీజర్(సోప్) విభాగంలో మొదటి బహుమతి ట్రాపిని మేనేజర్ అల్లావుద్దీన్, ఎస్ఓ సునీల్, ఫిట్ కమిటీ అందుకున్నారు. కోల్ కట్టింగ్‌లో మొదటి బహుమతిని బి రిలే కోల్ కట్టర్లు పవన్ రాజ్, సంతోష్, సంపత్, శ్రీనివాస్, వెంకటేష్, సపోర్టింగ్‌లో ఏ రిలే సపోర్ట్ మేన్స్ దేవయ్య, సమ్మయ్య, శ్రీనివాస్, మైనింగ్ విభాగంలో ప్రశాంత్‌లు బహుమతులు అందుకున్నారు.

లైఫ్‌సేవర్ అవార్డు గ్రహీతకు సన్మానం



అవార్డు గ్రహితను సన్మానిస్తున్న నాయకులు

నవతెలంగాణ-ఆదిలాబాద్

లైఫ్ సేవర్ అవార్డు పొందిన నరసింహంను శుక్రవారం సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి, బ్రాంచ్ కార్యదర్శి గోదారి భాగ్యరాజు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు రాజారెడ్డి మాట్లాడుతూ శ్రీరాంపూర్ ఓసీలో ఈసీ ఆపరేటర్‌గా పని చేస్తున్న నరసింహం అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ గనిలో మార్చి 7న జరిగిన ప్రమాదంలో అత్యంత ధైర్య సాహసాలతో ముగ్గురు కార్మికుల ప్రాణాలను కాపాడారన్నారు. రెస్క్యూ సిబ్బంది చాలా సమస్యలు ఎదురుకుంటున్నారని వాటిని యాజమాన్యం వెంటనే పరిష్కరించాలన్నారు. గత సంవత్సరం దహేగాం మండలంలో వరదల్లో చిక్కుకున్న వారిని కాపాడడానికి వెళ్లి చనిపోయిన చిలుక సతీష్ కుమారుడి వయసు తక్కువ ఉన్నందున ఎంఎంసీ ఇస్తూ 18 సం.రాల వయసు నిండిన తర్వాత ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రెస్క్యూ వారికి కోల్ ఇండియాలో చేసుకున్న ఒప్పందం ప్రకారం అలవెన్స్‌లను పెంచాలని, ప్రతి సంవత్సరం ఉత్తమ కార్మికులను గుర్తించినట్లుగా రెస్క్యూ మెంబర్లను కూడా గుర్తించి సన్మానించాలన్నారు. రెస్క్యూ మెంబర్లకు ప్రత్యేక కోటా కింద క్వార్టర్లు కేటాయించాలని, రెస్క్యూలో వాడే ఆపరేటర్లకు ఎల్1 టెండర్లు వద్దని తగినన్ని స్పేర్‌పార్ట్స్ అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు గుల్ల బాలాజీ, ఆర్గనైజింగ్ కార్యదర్శి వెంగళ శ్రీనివాస్, ఫిట్ కార్యదర్శి శ్రీపతి బాణేష్, రాజేశం పాల్గొన్నారు.

దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ-దండేపల్లి

మండలంలోని తాళ్లపేట గ్రామానికి చెందిన దళిత యువకుడు అట్కపురం ప్రశాంత్‌ను కులం పేరుతో దూషించి దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చెన్నూరు సమ్మయ్య, జాతీయ ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు కొండ నరేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం ప్రశాంత్‌ను వారు పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో కూడా కులం పేరుతో దూషించి దాడి చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రోజురోజుకు దళితులపై దాడులు పెరిగిపోతతున్నాయని, చట్టాలను మరింత బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. వారి వెంట బీం ఆర్మీ జిల్లా నాయకులు నరేష్, రావణ్ ఉన్నారు.



బాదితున్ని పరామర్శిస్తున్న నాయకులు

ప్రతి ఒక్క ఉద్యోగి రక్షణలో భాగస్వామి కావాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్

సింగరేణి సంస్థలో ప్రతి ఒక్క ఉద్యోగి రక్షణలో భాగస్వామి కావాలని తనిఖీ బృందం కన్వీనర్ డి.లలిత్ కుమార్ సూచించారు. శుక్రవారం శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే 7 గనిలో 54 వార్షిక రక్షణ పక్షోత్సవాలలో భాగంగా గనిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం రికార్డు స్థాయిలో అతి తక్కువ ప్రమాదాలు నమోదు అయ్యాయని తెలిపారు. రక్షణ కోసం ఉద్యోగులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చేసిన రక్షణ పరికరాలను పనిముట్లను వాడాలని, రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని జీఎం బి. సంజీవ రెడ్డి అన్నారు. ఆర్కే-7 గని ఉద్యోగులు క్రమశిక్షణకు మారుపేరని, కార్మికులందరూ బార్డర్ సైనికులతో సమానమన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగులు రక్షణపై ప్రదర్శించిన నాటికను రక్షణ బృందం తిలకించి అభినందించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జీఎం కేహెచ్ఎన్ గుప్తా, ఏజీఎం(ఎంపీ) కార్పొరేట్ శ్రీనివాసరావు, ఎస్ఈ (ఈఅండ్ఎం)ఓసీపీ కార్పొరేట్ రామకృష్ణ, డీవై జీఎం కొత్తగూడెం ఏరియా (సర్వే) సదానందం, ఏరియా రక్షణ అధికారి శ్రీధర్, ఆర్కే-7 గ్రూప్ ఏజెంట్ రాముడు, గ్రూప్ ఇంజనీర్ రాజా రవిచరణ్, గని మేనేజర్ సాయి ప్రసాద్, రక్షణ అధికారి రవి శంకర్ పాల్గొన్నారు.



సింగరేణి ఉద్యోగులతో కలిసి విజయకేతనం చూపిస్తున్న రక్షణబృందం సభ్యులు

ఆరు గ్యారెంటీలపై విస్తృత ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-జన్నారం

గడపగడపకు కాంగ్రెస్ ప్రచారంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలపై నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. రెండవసారి అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ వల్ల ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. ఖానాపూర్ నియోజకవర్గంలో ఈసారి జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ప్రధాన కార్యదర్శి సయ్యాద్ ఫసివుల్లా, ఎంపీటీసీ కరుణాకర్, సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి హేమంత్ చారి, బీసీ సెల్ అధ్యక్షులు బినవిని రాజన్న యాదవ్, వార్డ్ మెంబర్ గంగన్న యాదవ్, నర్సింగరావు, శ్రీను, సత్తన్న పాల్గొన్నారు

నాణ్యత లోపించకుండా పనులు చేయాలి

నవతెలంగాణ-తాండూర్



నాణ్యత లోపించకుండా పనులను నిర్ధిష్ట సమయంలో పూర్తి చేయాలని ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ గుత్తెదారులను ఆదేశించారు. శుక్రవారం గోపాల్‌నగర్ గ్రామపంచాయతీని తనిఖీ చేశారు. ముందుగా శానిటేషన్ పనులను పరిశీలించి, మురికి కాలువల పూడికతీత, రోడ్లను సక్రమంగా పరిశుభ్రంగా ఉంచాలని జీపీ సిబ్బందికి ఆదేశించారు. సీసీరోడ్డు, పాఠశాల ప్రహారీ, వంటగది, ఇంకుడు గుంతలు, నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణం పనులను పరిశీలించి కార్యదర్శి వసంతకు సూచనలు చేశారు.

బీఆర్ఎస్ గెలవాలని పూజలు

నవతెలంగాణ-కోటపల్లి



మండలంలోని సిర్సా గ్రామ సర్పంచ్ పెద్దింటి పున్నం చంద్ చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్ మరోసారి గెలుపొందాలని గ్రామంలోని హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. శుక్రవారం పూజలు నిర్వహించి గ్రామంలో ప్రచారం చేపట్టారు. ఇంటింటికి తిరుగుతూ మేనిఫెస్టోను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చెన్నం వెంకటేష్, గ్రామ కమిటీ అధ్యక్షులు గొడిశెల రాజేశ్వర్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు జనగామ తిరుపతి, విద్యా కమిటీ చైర్మెన్ కీర్తి పున్నం , జిల్లపెల్లి ప్రభుదాస్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల రాస్తారోకో

నవతెలంగాణ-దండేపల్లి

రైతులకు వ్యతిరేకంగా కాంగ్రెస్ వ్యహరిస్తుందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతులకు వ్యతిరేకంగా కాంగ్రెస్ వ్యవహరిస్తుందని, రెండో విడత రైతుబంధు సమయం ఆసన్నమయ్యాక రైతుల ఖాతాల్లో రైతుబంధు జమ చేస్తామంటే అడ్డుపడుతుందని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌కి రైతులు బుద్ధి చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

c m y k

ఆదివాసుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం

- జల్, జంగల్, జమీన్‌కు ఆరాటం
- నిజాం నవాబును ఎదురించిన వీరుడు
- నేడు కుమురం భీం వర్ధంతి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

సమాజ పోకడలు తెలియని ఆదివాసులను చైతన్య పరుస్తూ వారి హక్కులను తెలియజేయడంతో పాటు వాటిపై దాడి చేసే వారి అంతుచూడడంలో కృతకృత్యుడయ్యాడు కుమురం భీం. ఆదివాసుల ఆరాధ్య దైవంగా కొలువబడుతున్న పోరాట యోధుడు భీం జల్, జంగల్, జమీన్ లక్ష్యంగా పోరాడారు. భీం వర్ధంతి సందర్భంగా ప్రత్యేక కథనం.

కుమురం భీం చరిత్ర

గిరిజన గోండు తెగకు చెందిన కుమురం చిన్ను-సోంబాయి దంపతులకు ఆసిఫాబాద్ తాలూకాలోని సంకేపల్లి గ్రామంలో 1901 సంవత్సరంలో భీం జన్మించాడు. అటవీశాఖ దాడిలో తండ్రి మరణించడంతో కెరమెరి మండలం సురదాపూర్‌కు వలస వెళ్లారు. అక్కడ ఆదివాసీలు సాగు చేసుకుంటున్న భూమిని సిద్ధికి అనే జమిందార్ అక్రమించడంతో ఆయనను హతమార్చి అస్సాం వెళ్లిపోయాడు. 1928లో తిరిగి వచ్చాడు. అప్పటి నిజాం నవాబు ఆగడాలను ఎదిరిస్తూ జోడేఘాట్ కేంద్రంగా గెరిల్లా పంథాలో పోరాటాన్ని కొనసాగించాడు. 1940 అక్టోబర్‌లో జోడేఘాట్ అడవుల్లో మృతి చెందాడు.



జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తెచ్చిన పోరాట యోధుడు

జిల్లాలో ఉన్న జనాభాలో ఎక్కువ మంది ఆదివాసీ గిరిజనులున్నారు. మిగతా వారితో పోల్చినప్పుడు ఆదివాసీల సంస్కృతి సాంప్రదాయాలు భిన్నంగా ఉంటాయి. వీరు అడవిని దైవంగా కొలుస్తారు. అడవి బిడ్డలుగా వీరికి గుర్తింపు ఉండగా కుమురం భీం పోరాటంతో వీరి ఉనికి ప్రతి ఒక్కరికి తెలిసింది. రాష్ట్ర సాధన తర్వాత 2016లో నూతన జిల్లాల ఏర్పాటులో భాగంగా పోరాట యోధుని పేరుతో కొత్త జిల్లా ప్రకటించడంతో జిల్లాకు ప్రత్యేక గుర్తింపు వచ్చింది.

జోడేఘాట్ కేంద్రంగా అభివృద్ధికి ప్రణాళిక

ఆదివాసీల హక్కుల రక్షణ కోసం పోరాటం చేసి అమరుడైన కుమురం భీం గుర్తింపుగా రాష్ట్ర సాధన తర్వాత ముఖ్యమంత్రి హోదలో మొట్టమొదటిసారి జోడేఘాట్‌కు వచ్చిన కేసీఆర్ జోడేఘాట్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు ఇవ్వనున్నట్లు తెలిపారు. దానికి అనుగుణంగా మ్యూజియంతో పాటు, పార్కు, భీం విగ్రహ ఏర్పాటు, గ్రామస్తులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లాంటివి ప్రభుత్వం పూర్తి చేసింది. మరింత అభివృద్ధి చేస్తామని, ప్రభుత్వ పెద్దలు పదేపదే చెప్పినప్పటికీ అనుకున్న స్థాయిలో అభివృద్ధి జరగలేదని చెప్పవచ్చు.

నామమాత్రంగా వేడుకలు

కుమురం భీం వర్ధంతి వేడుకలు గతంతో పోలిస్తే ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున నేడు నామమాత్రంగా జరగనున్నాయి. ఉట్నూర్ ఐటీడీఏ పీఓ చాహత్ బాజ్‌పాయ్ జోడేఘాట్‌కు వచ్చి ఏర్పాట్లను పర్యవేక్షించడంతో పాటు పలు సూచనలు, సలహాలు అందించారు. అయితే గతంలో జరిగిన వర్ధంతి వేడుకలకు ప్రభుత్వ పెద్దలు, ప్రతిపక్ష నాయకులు పెద్ద ఎత్తున హాజరవడం, ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రస్తుతం వాటి జోలికి వెళ్లకుండా కేవలం వేడుకల వరకు మాత్రమే పరిమితం అయ్యేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిసింది. ఏది ఏమైనా పోరాట యోధున్ని స్మరించుకోవడం ఎంతైనా అవసరం. ఆయన ఆకాంక్షను నెరవేర్చడానికి ప్రభుత్వం కృషి చేయాలని కోరుకుందాం.

అతిథి అధ్యాపకులకు దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-ఆసిఫాబాద్

బెండరాలోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న ఇంగ్లీష్, కామర్స్ అతిథి అధ్యాపకుల కోసం దరఖాస్తులను స్వీకరిస్తున్నట్టు ప్రిన్సిపాల్ కనకయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి అర్హత ఉన్నవారు 31న సాయంత్రం 4గంటలలోపు కళాశాలలో నేరుగా దరఖాస్తు చేసుకోవాలని, నెట్, సెట్ అర్హత కలిగిన అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. పీజీలో 55 శాతం మార్కులు కలిగి ఉండాలని, డిగ్రీ స్థాయిలో బోధన అనుభవం ఉండాలన్నారు.

నేడు గ్రంథపఠనం ముగింపు

నవతెలంగాణ-వాంకిడి

మండలకేంద్రంలోని జశ్వంత్ బుద్ధవిహార్‌లో మూడు నెలల నుండి కొనసాగుతున్న గ్రంథపఠనం(వర్షావాస్) శనివారం ముగింపు ఉంటుందని అంబేద్కర్ సంఘం నాయకులు విజయ్, శ్యాంరావు, జయరాం, పాండు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అంబేద్కర్ సంఘం నాయకులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, మహిళలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. ఉదయం జెండా వందనతో పాటు సంస్కృతిక కార్యక్రమాలు, సాయంత్రం అన్నదాన ఉంటుందని తెలిపారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

నవతెలంగాణ-భీమారం

బీఆర్ఎస్ పార్టీ తోనే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి సాధ్యమని మాజీ సర్పంచ్ డేగ రమేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని మద్దికల్ గ్రామంలో పార్టీ ప్రవేశపెట్టిన ఎన్నికల మేనిఫెస్టోను గ్రామ ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు చేయని అభివృద్ధిని బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిందన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో చెన్నూరు ఎమ్మెల్యే అభ్యర్థి బాల్క సుమన్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు.

నేడు విద్యా సంస్థలకు సెలవు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

కుమురంభీమ్ 83వ వర్ధంతి సందర్భంగా జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేట్ విద్యాసంస్థలకు సెలవు ప్రకటిస్తూ జిల్లా కలెక్టర్ బోర్కడ హేమంత్ ఉత్తర్వులు జారీ చేశారు. దీనికి బదులుగా నవంబర్ 11న రెండో శనివారం పని దినంగా పరిగణించి విద్యా సంస్థలను నిర్వహిస్తామని తెలిపారు.

రైతు శ్రేయస్సు పట్ల కాంగ్రెస్‌కు చిత్తశద్ధి లేదు

నవతెలంగాణ-తాండూర్

రైతుల సంక్షేమం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఎంపీపీ పూసాల ప్రణయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల నాయకులతో కలిసి కాంగ్రెస్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వమని, రైతుబంధు పథకాన్ని నిలిపేసేందుకే ఈసీకి లేఖ రాసిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారవుతుందని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బానయ్య, నాయకులు మహేందర్, రమేష్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-ముధోల్

మండలంలోని బోరిగాం గ్రామంలో శుక్రవారం పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వరి కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్టు పేర్కొన్నారు. ఏ రకం వరి ధాన్యం క్వింటాలుకు రూ.2203, బి రకం రూ.2183 ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఓ శ్రీనివాస్‌రెడ్డి డీఎం శ్రీకళ, డీసీఎస్ఓ ఎస్‌కె అలీ, డీటీ హనుమాన్‌జీ, సీఈఓ సాయరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధి కోనప్పతోనే సాధ్యం



నవతెలంగాణ - కౌటాల

మండలంలోని కనికి, కన్నెపల్లి గ్రామాల్లో శుక్రవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆదే వసంత్‌రావు ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి మేనిఫెస్టో కరపత్రాలను పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వసంత్‌రావు మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధి ఇంకా జరగాలంటే ఎమ్మెల్యే కోనేరు కోనప్పను మరోసారి గెలిపించాలన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న కోనప్పను మరిచిపోవద్దన్నారు. తన సొంత ఖర్చులతో స్పోకెన్ ఇంగ్లీష్ పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, గర్భిణులకు పౌష్టికాహార కిట్లు, రక్తదాన శిబిరాలు, ఉచిత కోచింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి యువకులను ఉద్యోగులుగా తయారుచేస్తున్న ఘనత కోనప్పదేనన్నారు. కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ పార్టీలు కోనప్పపై అసత్యపు ఆరోపణలు చేస్తూ ఓట్లు అడగడానికి వస్తున్నారని, ప్రజలు వారి మాయమాటలను నమ్మొద్దని తెలిపారు. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే కోనేరు కోనప్ప గెలుపుకు కృషి చేయాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో కన్నెపల్లి సర్పంచ్ మోర్లె రమేష్, కనికి సర్పంచ్ ఎడ్ల సత్తయ్య, మాజీ ఎంపీపీ నికోడె గంగారాం, నాయకులు బండి బాస్కర్‌గౌడ్, మందడి భీంరావు, రాచకొండ అశోక్, సెండే నాందేవ్, గుర్లె గంగారాం, కొత్రంగి తులసీరాం, నగోసె తిరుపతి, బొయిరె బాబురావు, మోర్లె ధర్మయ్య, నగోసె రామయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టులో కేసీఆర్ భారీ దోపిడీ

- కేసీఆర్, హరీష్‌రావు, చీఫ్ ఇంజనీర్లపై క్రిమినల్ కేసులు నమోదుచేయాలి
- డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

నవతెలంగాణ-సిర్పూర్(టి)

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మేడిగడ్డ బ్యారేజ్ నాసిరకంగా కట్టి రూ. లక్ష కోట్ల ప్రజా ధనాన్ని గంగపాలు చేసిన కేసీఆర్‌ను వచ్చే ఎన్నికల్లో ఓడించాలని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మండలంలోని చీలపెల్లి, పోసుగూడ, లింబుగూడ, మేడిపెల్లి, నవెగాం, జక్కాపూర్, పారిగాం, కొమ్ముగూడ గ్రామాల్లో పర్యటించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో చేపట్టిన ప్రాజెక్టులలో కమీషన్‌ల కోసమే కేసీఆర్ నిబంధనలు తుంగలోతొక్కి కాంట్రాక్టర్‌లకు వంతపాడడం వల్లనే ఈ దుస్థితి వచ్చిందని, పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుండి రూ. లక్షల కోట్ల రూపాయలు అప్పు తెచ్చి వృథా చేశారని, కాళేశ్వరం ప్రాజెక్టులో ముఖ్యమంత్రి కుటుంబం రూ.40 కోట్లు అక్రమంగా దోచుకున్నారని, మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోవడానికి ప్రధాన కారకులైన కేసీఆర్, హరీష్‌రావు, చీఫ్ ఇంజనీర్‌లపై క్రిమినల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపాలన్నారు. ప్రాణహిత చేవేళ్ల ప్రాజెక్టు రీడిజైన్ పేరుతో మేడిగడ్డకు తరలివెళ్లడానికి స్థానిక ఎమ్మెల్యే కోనేరు కోనప్ప కారణమని, తన స్వలాభం కోసమే ప్రాజెక్టు తరలిపోతున్నా ప్రభుత్వాన్ని ప్రశ్నించలేదని ఆరోపించారు. గోదావరి, ప్రాణహిత జీవనదులున్న పాలకుల నిర్లక్ష్యంతో ఉమ్మడి ఆదిలాబాద్ ఎడారిగా మారిందని, అలాగే సిర్పూర్ నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న తుమ్మిడిహేట్టి, సాండ్‌గాం, రణ్‌వెల్లి, కోర్సిని, గూడెం, హుడ్కిళి, లోనవెల్లి, సుర్దాపూర్, జంబుగ ఎత్తిపోతల ప్రాజెక్టులను పూర్తిచేయడంలో కేసీఆర్‌కు చిత్తశుద్ధిలేదని విమర్శించారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఎమ్మెల్యే కోనప్ప అన్నదాన సత్రం నడిపిస్తున్నారని, తక్షణమే ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలన్నారు. తెలంగాణ ఉద్యమకాలంలో కోనప్పను తెలంగాణ వీరప్పన్ అని సంబోదించిన కేసీఆర్ ఇప్పుడు ఆయనతోనే చెట్టాపట్టాలేసుకొని అక్రమ వ్యాపారాలు చేస్తూ రూ.వేల కోట్ల దోపిడి చేస్తున్నారని, ఎస్‌పీఎం కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ఎమ్మెల్యే విఫలమయ్యారన్నారు. కేంద్ర గిరిజన మంత్రిత్వ శాఖ ఉప ప్రణాళిక నిధులు సుమారు రూ.16 వేల కోట్ల నిధులు ప్రభుత్వం ఖర్చు చేయడం లేదన్నారు. ఆదివాసులుండే ప్రాంతాల్లో ట్రైబల్ నిధులతో వాగులపై వంతెనలు నిర్మించడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని, ఈ ప్రాంత సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే ఏనాడు ట్రైబల్ అడ్వైజర్ కౌన్సిల్‌లో మాట్లాడలేదన్నారు. ఆదివాసీ గూడాలకు రోడ్డు మార్గం లేక తీవ్ర ఇబ్బందులకు గురువుతున్నారని, కవ్వాల్ అటవీ సంరక్షణ పేరుతో ఆదివాసీ గూడాల్లో కనీస రోడ్డు మార్గాలు అభివృద్ధి చేయకపోవడం సిగ్గుచేటన్నారు. ఐటీడీఏ పీఓకు ఎమ్మెల్యే ఏఏ అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపారో బయటపెట్టాలన్నారు. కవ్వాల్ అటవీ ప్రాంతాల్లో దండెపెల్లి, ఉట్నూర్, జోడేఘాట్ వంటి ప్రాంతాలకు రోడ్డు మార్గాలు వేయలేదా అని ప్రశ్నించారు. కానీ అధికారం చేపట్టిన తర్వాత సిర్పూర్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలో రోల్‌మోడల్‌గా అభివృద్ధి చేస్తానని, రాబోయే ఎన్నికల్లో బీఎస్పీకి అధిక మెజార్టీ ఇచ్చి అధికారం ఇవ్వాలని ఆయన కోరారు. ఆయన వెంట పార్టీ రాష్ట్ర కార్యదర్శి సిడాం గణపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం ప్రవీణ్, మండల అధ్యక్షుడు బొడ్డు రవి, ఉపాధ్యక్షుడు రవీందర్ యాదవ్, నగరాడే రాజు, షేక్‌చాంద్, ముత్తుపేటేల్, అస్లాం, భీంరావు, దేవీదాస్, ప్రభాకర్ ఉన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

c m y k